www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 15 మార్చి 2023

5

కాకినాడ



ఆస్కార్ అవార్డు సూక్ష్మ కళాఖండం

ప్రజాశక్తి - పెద్దాపురం

త్రిబుల్ ఆర్ చిత్రంలో నాటు, నాటు పాటకు ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డు లభించిన నేపథ్యంలో పెద్దాపురం సూక్ష్మ కళాఖండాల శిల్పి తాళాబత్తుల సాయి మంగళవారం ఆస్కార్ అవార్డు సూక్ష్మ కళాఖండాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక గ్రాము బంగారంతో 15 మిల్లీమీటర్ల పొడవుతో ఈ సూక్ష్మ కళాఖండాన్ని 2 గంటల సమయంలో రూపొందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఈ అవార్డు రావడానికి ప్రధాన పాత్రధారులైన రాజమౌళి, కీరవాణి, చంద్ర బోస్,రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ లతోపాటు టీం సభ్యులను ఆయన అభినందించారు.



సూక్ష్మ కళాఖండం

క్లాప్ డ్రైవర్ల సమ్మె వాయిదా

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగర పాలక సంస్థలో పనిచేస్తున్న క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్) వాహన డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చర్చించి కృషి చేస్తున్న నేపథ్యంలో బుధవారం నుండి తలపెట్టిన సమ్మెను వాయిదా వేస్తున్నట్లు క్లాప్ డ్రైవర్లు ప్రకటించారు. మంగళవారం ఎం.శివశంకర్ అధ్యక్షతన క్లాప్ డ్రైవర్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లకు వారాంతపు సెలవులు అమలు చేయాలని, బీమా చేయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పని వత్తిడి తగ్గించాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని తదితర డిమాండ్లతో కాంట్రాక్టు సంస్థ అయిన స్వయంభూ ట్రాన్స్‌పోర్ట్ యాజ మాన్యానికి ముందుగా నోటీసు అందజేశామన్నారు. వారు సానుకూలంగా స్పందించక పోవడం వల్ల దశలవారీగా ఆందోళన జరిగింద న్నారు. అయితే ఈ నేపథ్యంలో కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చొరవ తీసుకుని నగర పాలక సంస్థ అధికారులు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో డ్రైవర్ల విన్నపాలను చర్చించారు. త్వరలోనే డ్రైవర్లతో సమావేశం నిర్వహించి సాధ్యమైన సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం నుండి తలపెట్టిన సమ్మె వాయిదా వేస్తున్నట్లు క్లాప్ డ్రైవర్లు ప్రకటించారు. డ్రైవర్స్ కుటుంబ పరిస్థితులను గమనించి ప్రజాప్రతి నిధులు, అధికారులు న్యాయం చేయాలని సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు సిఐటియు తరపున విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎం. శివ శంకర్, గంగాధర్, శ్రీనివాస్, సూరిబాబు, నాని, దుర్గా ప్రసాద్, భద్ర, రాము, రాజు, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పటిష్టంగా లింగ నిర్ధారణ నిషేధం

- జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ, పీఎన్‌డీటీ) చట్టం పటిష్ట అమలుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానంద హాల్‌లో లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో చట్టం అమలు తీరుపై సమావేశంలో చర్చించారు. స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు తదితరాలకు సంబంధించిన అంశాలను అధికారులు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. కాకినాడ జిల్లాలో 2022, ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల్లో 84 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించినట్లు వివరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ డివిజన్ స్థాయి ప్రోగ్రామ్ అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పరిధిలోని లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్, పోలీస్ శాఖ, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ తనిఖీలు అధికంగా చేపట్టాలని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల చిరునామా, మెషీన్ మార్పులు, క్లోజర్ అనుమతులకు సంబంధించిన ఆరు దరఖాస్తులకు, అసిస్టెట్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) సెంటర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఒక దరఖాస్తును సమావేశం ఆమోదించింది. జిల్లాలో మాత, శిశు మరణాలపైనా సమీక్షిస్తూ మాత, శిశు మరణాలు సంభవించకుండా ప్రతి దశలోనూ వైద్య, ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించా లని ఆదేశించారు. జిల్లాలో గత అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో చోటు చేసుకున్న మరణాలకు కారణాలను విశ్లేషించి, ఇలాంటి మరణాలు చోటుచేసు కోకుండా భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేసి, అమలుచేయాలని స్పష్టం చేశారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా గ్రామ స్థాయిలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ఫీవర్ సర్వేలను పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఆర్.రమేష్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీసీహెచ్ఎస్ డాక్టర్ పీబీ విష్ణువర్ధిని, డీఐవో డాక్టర్ ఐ.ప్రభాకర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.హేమలతాదేవి, డీఎస్‌పీ ఎస్.రాం బాబు, డెమో సీహెచ్ఎస్‌వీడీవీ ప్రసాదరాజు తదితరులు హాజరయ్యారు.



కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షిస్తున్న జెసి ఇలాక్కియా

సమస్యల పరిష్కారానికి పోరాడుదాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి పోరాడ దామని ఏపీటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి.పాండురంగా రావు పిలుపునిచ్చారు. మండలంలోని ఎర్రవరం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఏపీ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.ఫిలిప్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. విద్యను ప్రైవేటీకరించేందుకే ఎన్ఇపి విధానం ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆరోపించారు. మెగా డిఎస్‌సి ద్వారా 50 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని, ఇప్పుడు విద్యను ప్రైవేటీక రించేందుకు ఎన్ఇపి విధానం అమలు చేస్తోందన్నారు. మరణించిన ఉపాధ్యాయ కుటుంబానికి కారుణ్య నియామకాలు చేపట్టాలని, ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించా లని, ప్రీ ప్రైమరీ తరగతులు కొన సాగించాలని ఇంక్రిమెంట్లతో కూడిన పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి బూర్ల సత్య ప్రసాద్, నల్లబిల్లి శ్రీనివాస్, జిచంద్ర శేఖర్, వెన్న శ్రీనివాస రావు, జిల్లా ఉపా ధ్యక్షులు గోర్సా దుర్గాప్రసాద్, కే రామ చంద్రం, బి సురేష్, ఎండి సిరాజ్ తదితరులు ఉన్నారు.

చెత్తను తొలగించి సాగునీరివ్వండి

ప్రజాశక్తి - తాళ్లరేవు

సాగునీటి సరఫరాకు నిత్యం అడ్డంగా ఉన్న చెత్తను తొలగించి రైతాంగానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని మండలానికి చెందిన రైతులు కోరుతున్నారు. తాళ్ళరేవు మండలం ఇంజరం, కాజులూరు మండలం కోలంక సరిహద్దులో ఉన్న ఇంజరం వంతెన దిగువన తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కల్వర్టు వద్ద ప్రతిరోజు చెత్త తగులుకుని సాగునీటి సరఫరాకు ఆటంకంగా మారిందన్నారు. దానివల్ల మండలానికి రావలసిన సాగునీరు ఇంజరం వంతెన వద్ద నిలిచిపోతోందని తాళ్లరేవు మండల రైతులు చెబుతున్నారు. ఒక వైపు సాగునీటి ఎద్దడితో పొట్ట దశలో కొన్ని వందలాది ఎకరాలు ఈనిక రాకుండా, కొన్ని వందల ఎకరాలు సాగునీరు లేక నెరలు తీస్తున్నాయని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మసకపల్లి లాకుల వద్ద నుంచి తాళ్ళరేవు మండ లానికి వస్తున్న సాగునీటిలో భాగంగా ఇంజరం వంతెన వద్ద, మల్లం కోట లాకుల వద్ద ఉన్న అడ్డంకుల వల్ల సైఫాన్ లోకి సక్రమంగా సాగునీరు రావడంలేదని దీనిపై నీటిపారుదల శాఖ అధికారులు తగు శ్రద్ధ వహించి పలుచోట్ల పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి సాగునీటి సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



ఇంజరం వంతెన వద్ద పేరుకుపోయిన గుర్రపుడెక్క

సాగునీటి ఎద్దడిపై కాల్వల పరిశీలన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

కాకినాడ వ్యవసాయశాఖ ఎడిఎ జివి పద్మశ్రీ మంగళవారం ఎఒ ఇమ్మిడిశెట్టి సత్య, మండల ఇరిగేషన్ ఎఇ నాగేశ్వరరావులు రైతులతో కలసి మాధవపట్నంలో సాగు నీటి ఎద్దడి ఉన్న వరి పంట పొలాలను, పంట కాలవలను పరిశీలించారు. రైతులు నీటి ఎద్దడిని అధిగమించేలా డ్రెయిన్‌లోకి ఒకవైపు పైపును మూసి తగు జాగ్రత్తతో నీటిని వినియోగించుకో వాలని సూచించారు. ఏలేరు కాల్వ గుండా వస్తున్న నీటిని వినియోగించుకోవా లన్నారు. అలాగే 5 హెచ్‌పీ మోటార్లు పెట్టి నీటిని తోడుకోవాలని, అందు అయిన ఆయిల్ ఖర్చులు ఇస్తామని రైతులకు చెప్పారు. గరువు కాలవ గుండా వచ్చే నీటిని వెరుశనగ పంటకాలం పూర్తకావడంతో వచ్చే నీటిని వరి పొలాలకు మళ్లించవలసిందిగా రైతులకు సూచించారు. అలాగే ఇ-పంట నమోదు జాబితాలు పరిశీలించుకొని రైతులు అభ్యంతరాలు ఉంటే గ్రీవెన్స్ రిజిస్టరులో నమోదు చేయాలని ఎడిఎ పద్మశ్రీ సూచించారు.



మాధవపట్నంలో పంట నీటి కాల్వను పరిశీలిస్తున్న ఎడిఎ పద్మశ్రీ, ఎఒ సత్య, ఇరిగేషన్ ఎఇ నాగేశ్వరరావు బృందం

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కాజులూరు

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ బుధవారం నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని ఫస్ట్ ఇయర్ ఇంటర్ పరీక్షలకు కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి 150 మంది, సెకండియర్ 120మంది, గొల్ల పాలెం పిఎస్ఎన్ మూర్తి కాకతీయ విద్యా సంస్థల నుండి 180 మంది, సెకండియర్ 130 విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. .

తాళ్లరేవు : నేటి నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తాళ్ళరేవు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు.360 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పరీక్ష ఉదయం 9 గంటలకే ప్రారంభమవుతుందని, అరగంట ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి అన్నారు.

పంట రక్షించాలని రైతుల వినతి

ప్రజాశక్తి -రౌతులపూడి

ఎ.మల్లవరం గురుకుల పాఠశాల ఆనుకుని ఉన్న పంటలను విద్యార్థులు ధ్వంసం చేస్తున్నారని తమ పంటలును కాపాడాలని డిసిఓ మురళీకృష్ణను రైతులు కోరారు. మంగళవారం గురుకుల పాఠశాలకు సందర్శనకు విచ్చేసిన మురళీకృష్ణకు రైతులు విన్నవించారు. పంటలకు నష్టం చేకూర్చ కుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

అల్బెండజోల్‌తో రక్త హీనతకు చెక్

నులిపురుగుల నివారణ దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, అంగన్‌వాడీల్లో పిల్లలందరికీ ఆల్బెండల్ జోల్ మాత్రలు వేశారు. మండల విద్యాశాఖాధికారులు, పిహెచ్‌సిల డాక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు కార్యమ్రాల్లో పాల్గొని నులిపురుగుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ మాత్రలు పిల్లలతో మింగించారు.

ప్రజాశక్తి - కాకినాడ

అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా బాలబాలికల్లో రక్తహీనత లోపాన్ని అధిగమించొచ్చని జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ పిలుపునిచ్చారు. స్థానిక ఆనంద భారతి మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం 50వ జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జెసి ఇలాక్కియా పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 4.62 లక్షల మంది చిన్నారులకు మాత్రలు అందించనున్నట్లు వెల్లడించారు. మంగళవారం మాత్రలు వేసుకోని వారికి ఈ నెల 18న మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మాత్రలు ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని జేసీ ఇలక్కియ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ రమేష్, డీఐవో డాక్టర్ ఐ ప్రభాకర్, రాష్ట్రీయ బాల ఆరోగ్య స్వాస్థ్య కార్యక్రమం సమన్వయ కర్త డాక్టర్ కె సత్యనారాయణ, డిప్యూటీ డీఈవో ఆర్‌జే డేనియల్ రాజు, ఎంహెచ్‌వో డాక్టర్ కె ప్రథ్వీచరణ్, ఇతర వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డెమో సీహెచ్ఎస్‌వీడీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. **పెద్దాపురం** సత్తమ్మ కాలనీలోని సాగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో ఎంఇఒ సిహెచ్‌వి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సుదీప్తి, డాక్టర్ మౌనిక పిల్లలతో మాత్రలు మింగించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు, హెచ్ఎం కే ప్రసాద్, హెచ్.వి వీరలక్ష్మి, ఉపాధ్యా యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు. **సామర్లకోట** యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్‌లో ఎంఇఒ వై శివరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ జ్యోతి, తోట గోపాలకృష్ణ మున్సిపల్ హైస్కూల్‌లో కౌన్సిలర్ నేతల హరిబాబు ఆధ్వర్యంలోనూ, స్థానిక బివిఆర్ మున్సి పల్ హైస్కూల్ లోనే కౌన్సిలర్ బాగా సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మాత్రల పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు యు.సత్యనారాయణ, టి శ్యాంసుందర్ పాల్గొన్నారు. **జగ్గంపేట** హైస్కూల్ వద్ద ఎండిఓ హరికష్ణ అధ్యక్షతన కార్యక్రమంలో జగ్గంపేట మండల వైద్య శాఖ అధికారిణి రాజుపూడి పిహెచ్‌సి డాక్టర్ గౌతమి, డాక్టర్ వై. శ్రీరామ్‌ల పర్యవేక్షణలో పిల్లలకు ఆల్‌బెండాజోల్ మాత్రలు వేశారు. ఎవరైనా ఇంకా మాత్రలు వేసుకోని వారికి ఈ నెల 18న మాత్రలు వేయనున్నట్టు ఎండిఒ హరికృష్ణ తెలియజేశారు. కార్యమ్రంలో ఎంఇఒ ఆర్.స్వామి, హెచ్ఎం హెచ్. సత్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **గండేపల్లి** పిహెచ్‌సి అధికారి డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పిహెచ్‌సి సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు, ఉపాధ్యాయులు అల్బెండజోల్ మాత్రలను పిల్లలతో మింగించారు. మంగళవారం 95శాతం పిల్లలకు మాత్రలు వేసినట్టు డాక్టర్ సౌమ్య తెలిపారు. మిగిలినవారికి ఈనెల 18న మాత్రలు వేయనున్నట్టు తెలిపారు. **ఏలేశ్వరం** మండల పరిధిలో 116 కేంద్రాల్లో నులిపురుగు మాత్రల పంపిణీ చేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి కె.భాస్కర్ రావు అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి బి.అబ్బాయి ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలు కళాశాలలు అంగన్‌వాడీ కేంద్రాల్లో 1-19 సంవత్సరాలు వయసు కలిగిన 16,807 మందికి గాను 15975 మందికి ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు.



బాలికలకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న జెసి ఇలాక్కియా



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు బడుగు సీతారామరాజు

19న కళా ప్రదర్శనలకు ఎంపికలు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని సకల కళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ ఆదివారం పలు కళల ప్రదర్శనా పోటీలకు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సామర్లకోట సకల కళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు బడుగు సీతారామ రాజు, ఆర్ రాజు మాస్టారు, గౌరవ సలహాదారులు, ప్రముఖ దర్శకులు కె బి ఆనంద్, అలమండ ప్రసాద్ మంగళవారం తెలిపారు. ఈనెల 22 వ తేదీఉగాది సందర్భంగా సకల కళా సమాఖ్య ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో కూచిపూడి, భరత నాట్యం, ఏకపాత్రాభినయం, దేశభక్తి గీతాలు, రంగస్థల నాటకాలు, సినీ గానాలహరి కార్యక్రమాలతో ఉగాది ఉత్సవాలను సాయంత్రం 6 గంటల నుంచి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దీనిలో భాగంగా 19వ తేదీ ఆదివారం ఉదయం నుంచి స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో నృత్య ప్రదర్శనలు, ఏకపాత్రాభినయం, పాటల పోటీలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 6 నుంచి 10వ తరగతి చదువుతున్న మండల పరిధిలోని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు నన్నారు. వీటిలో ఉత్తమ ప్రదర్శనలు మూడేసి చొప్పున ఎంపిక చేసి ఉగాదినాడు వాటిని ప్రదర్శింప జేయడంతో పాటు వారికి ఉత్తమ అవార్డులను అందించనున్నట్లు వారు చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు 19వ తేదీ ఉదయం 9 గంటలకల్లా లయన్స్ క్లబ్ భవనంలో హాజరు కావాలని తెలిపారు.

ఆశీల వేలం వాయిదా

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ 2023 -24 ఆర్థిక సంవత్సరానికి పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆసీలు వసూలు చేసుకునే హక్కుకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జె సురేంద్ర అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ప్రారంభ పాట రూ.18 లక్షల 50 వేలుగా నిర్ణయించి పాట మొదలు పెట్టగా కాంట్రాక్టర్లు ఎవరూ పాటలో పాల్గొని ఆపై పాట అదనంగా కొనసాగించ లేదు. కాంట్రాక్టర్లు మున్సిపాలిటీ ప్రకటించిన ప్రారంభ వేలంపాట కంటే అదనంగా పాట కొనసాగించక పోవడంతో వేలంపాట ఈ నెల 18 వ తేదీకి వాయిదా వేసినట్లు కమిషనర్ తెలిపారు.

శాస్త్రవేత్త ఐన్‌స్టీన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద పలువురు సభ్యులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఎనర్జీ ఫార్ములా, 300కు పైగా ఆయన శాస్త్రీయ రచనలను, 150కి పైగా శాస్త్రీయతర రచనలు చేశారని, తక్కువ రేడియేషన్ సాంద్రతతో కాంతి యొక్క ఉష్ణ లక్షణాలను పరిశోధించారని, సైన్స్, మెడిసిన్, ఫిలాసఫీలో ఆయన గౌరవ డాక్టరేట్ డిగ్రీలను, ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతిని కూడా ఆయన పొందార తెలిపారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.




అచ్చంపేటలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న బ్రహ్మానందం

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ప్రకృతి వ్యవసాయం సాగుపై మండలంలోని అచ్చంపేట ఎంపియుపి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం అవగాహన ర్యాలీ సదస్సుల ద్వారా అవగాహన కల్పించారు. ఎంపియుపి పాఠశాల హెచ్ఎం నల్లం అచ్యుత రామచంద్రమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వీరంరెడ్డి చినబాబు, ప్రకృతి వ్యవసాయ గ్రామ అధ్యక్షులు సలాది బ్రహ్మానందం (రమేష్) తదితరులు పాల్గొని భూమి బాగంటేనే మనం బాగుంటామని, నేల సారవంతం అవ్వడానికి 32 రకాల వంగడాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో ప్లకార్డులు చేతపట్టి విద్యార్థినీ విదార్థులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ళు, బిస్కెట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వీరంరెడ్డి వెంకయ్య (నానీ), స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవు

కార్పొరేషన్ కమిషనర్ రమేష్ హెచ్చరిక

మస్తరు కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పారిశుధ్య కార్మికులు సకాలంలో విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ హెచ్చరించారు. మంగళవారం ఆయన కాకినాడ బాల భవన్ వద్దనున్న మస్తర్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్మికుల హాజరును పరిశీలించారు. విధులకు సకాలంలో హాజరవుతున్నారో లేదో ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ కొన్ని సర్కిళ్ల లో రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు విధులకు గైర్హాజరవుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైన పారిశుధ్య విభాగంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. కొంతమంది బాధ్యతా రాహిత్యంగా ఎటువంటి సమాచారం లేకుండా విధులకు రాకపోవడం, గైర్హాజరు కావడం వంటి ఫిర్యాదులు ఉన్నాయని, అటువంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. అవసరమైతే ఔట్సోర్సింగ్ కార్మికులను విధుల నుంచి తొలగించాల్సి వస్తుందని హెచ్చరించారు. రెగ్యులర్ కార్మికులు కూడా ఇదే తరహాలో వ్యవహరిస్తే వీరిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో బాధ్యతారహిత్యం ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తడి-పొడి చెత్త సేకరణ, ఇంటింటికి చెత్త సేకరణను పరిశీలించి శానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్మికులకు సూచనలు ఇచ్చారు. అనంతరం వెంకటనగర్ ప్రాంతంలో జరుగుతున్న పూడికతీత పనులను, క్యాన్సర్ హాస్పిటల్ సమీపంలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ రవివర్మ, సిబ్బంది ఉన్నారు.



కొత్త వాలంటరీలకు నియామక పత్రాలు అందిస్తున్న కమిషనర్ రమేష్

బాధ్యతాయుతంగా పని చేయండి

- కొత్త వలంటీర్ల కు కమిషనర్ రమేష్ సూచన

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడంలో వలంటీర్ల పాత్ర ఎంతో కాలకమని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ అన్నారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో 38 మంది నూతన వలంటీర్లకు కమిషనర్ మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీపీఆర్వో మానే కష్ణమోహన్, సిబ్బంది సుబ్రహ్మణ్యం, శివప్రసాద్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - గండేపల్లి

తన కుమార్తెను కిడ్నాప్ చేశాడంటూ తల్లి కోడి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు గండేపల్లి ఎస్ఐ వై గణేష్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గండేపల్లి వివాహితుడు వేమిరెడి సత్యానందం అదే గ్రామానికి చెందిన గత కొంతకాలంగా నాగమణి రెండవ కూతురు జడ్పీ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న 14 ఏళ్ల బాలిక వెంటపడుతూ ఆమెను వేధించేవాడు. పలుమార్లు పెద్దలలో పెట్టినప్పటికీ అతను పెద్దల మాట కూడా లెక్కచేయ కుండా ఆ అమ్మాయి వెంటపడుతూ ఆమెకు మాయ మాటలు చెప్పి ఈ నెల 7వ తేదీన ఆ అమ్మాయి స్కూలుకి వెళ్లడానికి ఆటో కోసం ఇంటి బయట వేచి ఉండగా సత్యానందం ఆమెను కిడ్నాప్ చేసి తీసుకుని వెళ్లిపోయాడని, సత్యానందమే బాలికను తీసుకువెళ్లిపోయినట్లుగా గ్రామంలో అందరికీ తెలియడంతో మరుసటి రోజున ఆమెను యలేరిని గ్రామానికి తీసుకుని వచ్చినట్లు బాలిక తల్లి కోడి నాగమణి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్ఐ వై గణేష్ కుమార్ తెలిపారు.

పేకాటశిబిరంపై దాడి : 8 మంది అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని వేట్లపాలెంలో పేకాట శిబిరంపై దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్టు సామర్లకోట సిఐ కెదుర్గాప్రసాద్ తెలిపారు. తన సిబ్బందితో మంగళ వారం ఆకస్మిక దాడులు నిర్వహించి 8 మందిని అదుపు లోకి తీసుకుని వారి నుండి రూ.20,160 స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్టు సిఐ తెలిపారు.

10 లీటర్ల సారాతో ముగ్గురి అరెస్ట్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఎస్‌సిఇబీ సిబ్బంది సోమవారం తెల్లవారు జామున మండలంలోని ఒమ్మంగి గ్రామ రామాలయం వద్ద సారతో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు సీఐ పి.అశోక్ తెలిపారు. ప్రత్తిపాడు మండలం ఈ గోకవరానికి చెందిన పూజల సత్తిబాబు, మాడెం గణేష్‌లు బురద కోట గ్రామం నుండి తమ మోటార్ సైకిల్‌పై 10 లీటర్ల సారాను ఒమ్మంగి తరలించి రామాలయం వద్ద కొప్పన అప్పారావుకు అందజేస్తుండగా తమ సిబ్బంది వలపన్ని పట్టుకున్నార న్నారు. ముగ్గురు వ్యక్తులను మోటార్ సైకిల్‌తో సహా సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యుత్ వైర్లు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు మండలం ఒమ్మంగిలో సోమవారం హైపర్ విద్యుత్ వైర్లు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధమైందని బాధితుడు కరణం ఆదినారాయణ తెలిపాడు. తమ పశువుల గ్రాసం కోసం ఒమ్మంగి గ్రామంలో రూ.10 వేలకు ఎండు గడ్డి కొనుగోలు చేసి ఇమిడిశెట్టి బాబాయ్‌కి చెందిన ట్రాక్టర్‌పై తమ గ్రామం సామర్లకోట మండలం వెంకట కృష్ణ రాయపురం తరలిస్తుండగా గ్రామంలో 11 కెవి విద్యుత్ వైర్లు క్రింద నుండి ఉండడంతో తగిలి గడ్డితో పాటు ట్రాక్టర్ తోట్టి పూర్తిగా దగ్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల సమాచారంతో ప్రత్తిపాడు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కోటనందూరు

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు అన్నారు. మంగళవారం తుని పట్టణంలో వి.ధర్మరాజు అధ్యక్షతన ఏపీడబ్ల్యూజేఎఫ్ తుని నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు వాతాడ నవీన్ మాట్లాడుతూ విలేకరులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, బీమా సౌకర్యాన్ని పునరుద్ధించాలని, కరోనాతో మతి చెందిన విలేకరులకు పరిహారాన్ని అందజేయాలని ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని, 60 సంవత్సరాల నిండిన ప్రతి జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన ఏపీ డబ్ల్యు జే ఎఫ్ నూతన కార్యవర్గంతో నవీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. లీగల్ సహాయకులుగా బోడపాటి సతీష్, గౌరవ అధ్యక్షులుగా పి. వంశీ, అధ్యక్షులుగా బోడపాటి ప్రవీణ్ చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా అల్లవరపు అచ్చారావు, అన్నం శివరామకష్ణ, కోశాధికారిగా గరిసింగు సత్య వెంకట వరప్రసాద్, జాయింట్ కార్యదర్శిగా పడాల ప్రసాద్, ట్రెజరర్‌గా కె. లోవరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిహెచ్ రామకృష్ణ తో పాటుగా పది మంది కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు, కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం.లక్ష్మణ్, బోట్ల లోవరాజు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

18 వరకూ ఆధార్ ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలో అన్ని గ్రామాలలో ఈ నెల 18 వరకూ ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ శ్రీలలిత తెలిపారు. ఈ మేరకు మంగళవారం పనసపాడు, పీ వేమవరం, గ్రామాల్లో నిర్వహించామని, 15న ఉండూరు, నవర, జి.మేడపాడులలో, 16న మామిళ్ళదొడ్డి, అచ్చంపేట, పెదబ్రహ్మదేవం లోనూ, 17న ఆర్. చంద్రంపాలెం, గొంచాల, పెదబ్రహ్మదేవం లలోనూ, 18న పవర, వీకే రాయపురం వేట్లపాలెంల లోనూ ఆధార్ అప్డేటేషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ శ్రీలలిత చెప్పారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - కాజులూరు

బాలిక వివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు అంగన్‌వాడీ గొల్లపాలెం సెక్టర్ సూపర్వైజర్ కెవి. రమణి కుమారి తెలిపారు. మంగళవారం అంగన్‌వాడీ గొల్లపాలెం సెక్టార్ సూపర్వైజర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమణి కుమారి మాట్లాడుతూ గ్రామాలలో కొంతమంది అవగాహన లేకపో వడంతో బాలికలకు వివాహం చేస్తున్నారని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి బాలికల తల్లిదండ్రు లకు అవగాహన కల్పించాలన్నారు.

డ్రోన్ ల ద్వారా పురుగు మందుల పిచికారీ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

డ్రోన్ల ద్వారా పంట పొలాలలో పురుగు మందులు పిచికారి చేయడం ద్వారా రైతన్నలకు సమయం, సొమ్ము అవుతుందని ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారి వై గంగాధర్ అన్నారు. డ్రోన్ ద్వారా 10 లీటర్ల పురుగు మందును పిచికారి చేసే విధానాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. గ్రామంలోని అయిదుగురు రైతులు గ్రూప్‌గా ఏర్పడి 40 శాతం రాయితీపై డ్రోన్లను పొందవచ్చని, ఆసక్తి గల రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

18 నుంచి జిల్లాలకు పది ప్రశ్నపత్రాలు

- ఏడు జిల్లాల్లో 1,59,679 విద్యార్థుల పరీక్షకు హాజరు
- 911 పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు
- ఆర్‌జెడి నాగమణి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌జెడి నాగమణి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఉభయ గోదావరి జిల్లాలో ఉన్న ఏడు జిల్లాలకు ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు సంబంధించిన ప్రశ్న పత్రాలు సంబంధిత కార్యాలయాలకు రానున్నాయని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి నాగమణి పేర్కొన్నారు. మంగళవారం పదవ తరగతి సంబంధించిన వివరాలను ఆమె వెల్లడించారు. ఉభయగోదావరి జిల్లాలో ఏడు జిల్లాల్లోనూ 1,59,679 మంది విద్యార్థులు 911 పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే సిడి పిఎస్ ఇన్చార్జిలను నియమించారని, ఈ నెల 16న సీఎస్‌డి, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేశామన్నారు. పోలీస్ స్టేషన్‌కు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న పరీక్షా కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు రాశాల అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు.

రూ.55 లక్షలతో ప్రణాళిక సిద్ధం

- తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు
- ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ శ్రీనివాస్



ఎస్ఇ శ్రీనివాస్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వేసవిలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా రూ.55 లక్షలతో వేసవి ప్రణాళికలు సిద్ధం చేశామని ఎస్ఈ ఎం.శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తే రెండు మండలాల్లో ఎండీఒ, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఈఒలతో మండలాల్లో ఏర్పాటు చేసిన కమిటీలు చర్చించి సమస్యను పరిష్కరిస్తాయన్నారు. మార్చి 15 నాటికి 15 చేతి పంపులకు మరమ్మతులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 15 నాటికి సమగ్ర రక్షిత నీటి పథకంలో 15 ట్యాంకులను, సింగిల్ విలేజ్లో 7 ట్యాంకులను శుభ్రం చేయనున్నట్లు చెప్పారు. తాగునీటి సమస్య ఎక్కువగా ఉండే 15 ఆవాస గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామన్నారు. వీటికి గాను రూ.39.72 లక్షల నిధులతో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ నిధులను ఆయా గ్రామ పంచాయతీల 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి లేక పంచాయతీ సాధారణ నిధుల నుంచి సేకరిస్తామన్నారు. మెట్ట ప్రాంతాలైన ప్రత్తిపాడు, జగ్గంపేట, తుని నియోజక వర్గాల ప్రాంతాల్లో రూ 6.84 లక్షలతో ఇప్పటికే గుర్తించిన 72 చేతి పంపులను శుభ్రం చేయించను న్నట్లు చెప్పారు. తూరంగి-1, పెదపూడి-1, మండలాల్లో పంపింగ్ ద్వారా చెరువుల నింపడానికి రూ.8.5 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం రూ.55.06 లక్షలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సమస్య లేదని, మే నెలలో ఎండ తీవ్రతను బట్టి కొన్ని గ్రామాల్లో సమస్య ఎదురవ్వ వచ్చన్నారు. దానికి త గిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అవసరాన్ని బట్టి ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయిస్తామన్నారు.

కొనుగోలు చేయండి.... యజమానులు కండి...

- కోరంగిలో మహిళా మార్ట్ : డిఆర్‌డిఎ పీడీ శ్రీ రమణి



మహిళా సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకుంటున్న పీడీ శీ రమణి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మహిళలంతా మీరు ఏర్పాటు చేసుకున్న మహిళా మార్ట్‌లో కొనుగోలు చేయడం ద్వారా యజమానులు కావాలని డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీ రమణి అన్నారు. తాళ్ళరేవు మండలం కోరంగిలోని జి.ఎం.సి. బాలయోగి కళ్యాణ మండపంలో త్వరలో ఏర్పాటు చేయనున్న చేయూత మహిళా మార్టు పై మహిళా సంఘాలకు తాళ్ళరేవు ఏపీఎ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వైయస్సార్ క్రాంతి పథంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు కిరాణా షాపులు, పశువుల కొనుగోలు వంటి వ్యాపారాలకు ధీటుగా మహిళలు మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చేయూత మహిళా మార్టులను ఏర్పాటు చేస్తోందన్నారు. మహిళా సంఘాల ప్రతినిధులను యజమానులుగా చేయడానికి ఈ మహిళా మార్ట్ ప్రాజెక్టు ప్రారంభిస్తోందని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి మహిళ నుంచి రూ. 200లు వాటాదనంగా స్వీకరించామని తాళ్లరేవు మండలంలో 22 వేల మంది మహిళల నుంచి రూ.44 లక్షలు మూలధనంతో ఈ మహిళా మార్టును త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వంతో ఒప్పందం కుదిరిన ప్రోక్టర్ అండ్ గాంబుల్ (పి.అండ్. జి.), హెచ్.యు.ఎల్. వంటి సంస్థలతో పాటు రిలయన్స్ సంస్థ ద్వారా ప్రత్యేక ధరలకు కిరాణా, పప్పు దినుసులు, ఇతర వస్తువులు దిగుమతి చేసి మహిళా మార్ట్‌లో సరసమైన ధరలకు విక్రయించనున్నట్లు ఆమె తెలిపారు. మహిళా మార్ట్‌లో కొనుగోలు చేసిన మహిళా సంఘాల మహిళలకు ప్రత్యేక రిబేటు ఉంటుందన్నారు. ఈ మార్ట్ లో కొనుగోలు చేయడం ద్వారా వచ్చిన లాభాలు మహిళా సంఘాలకే నేరుగా నేరుగా వస్తాయని దాని ద్వారా మహిళలే యజమానులుగా మారే అవకాశం ఉందని తెలిపారు. మండలంలోని 17 పంచాయతీల నుంచి 17 మంది మహిళలు ఈ మార్టు నిర్వహణ సభ్యులుగా ఉంటారన్నారు. వీరిలోంచి ఒక చీఫ్ ప్రమోటర్ ఎన్నిక చేసి ఆమె ద్వారా మార్ట్‌ను నిర్వహణ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను ఆమె తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు మేనేజర్ ఐ.బి. టి బాబురావు, వైయస్సార్ చేయూత జిల్లా ప్రాజెక్టు అధికారి విబిఆర్. రాయ్, తాళ్ళరేవు ఏపీవో సన్యాసిరావు, పలు మహిళా సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్


ఇంకా ఇళ్ల నిర్మాణం చేపట్టని సుమారు 25 మంది లబ్ధిదారులకు సత్వరమే పనులు చేపట్టాలని ఎంపిడిఒ డి శ్రీలలిత అవగాహన కల్పించారు. మండలంలోని పవర జగనన్న లే అవుట్‌కు చెందిన ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులతో ఎంపిడిఒ డి శ్రీలలిత సమావేశం నిర్వహించారు. ఇప్పటికే మార్కింగ్ ఇచ్చి నిర్మాణం జరుగుతున్న ఇళ్ల నిర్మాణం తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. పెదబ్రహ్మదేవంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు శిబిరంలో సుమారు 180 మంది విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించినట్లు ఎంపిడిఒ డి శ్రీలలిత చెప్పారు.

వివాహాల నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

మహిళా సంక్షేమం కోసం ప్రతి వివాహాన్ని తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయిం చాలని న్యాయవాది పెండెం శ్రీదేవి సూచించారు. సర్పవరం జంక్షన్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వివాహం అనంతరం కొందరు భార్య, పిల్లలను వదిలి పోతూండటం, కొందరు వివాహం చేసుకుని కూడా చేసుకోలేదంటూ మోసం చేస్తూన్న నేపథ్యంలో వివాహం జరిగిన నెల రోజులలోపు వీటిని రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. అధికారి సీలుతో వివాహ నమోదుపత్రాన్ని అందజేస్తారని శ్రీదేవి తెలిపారు. అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి అడబాల కృషి అభినందనీయం



అడబాలను సత్కరిస్తున్న హరిబాబు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

సుమారు మూడు దశాబ్దాల నుంచి వృద్ధుల సంక్షేమం కోసం సామాజిక సేవా కార్యకర్త అడబాల రత్న ప్రసాద్ చేస్తున్న నిరంతర కృషి అభినందనీయమని జాతీయ వినియో గదారుల సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు చదలవాడ హరి బాబు అన్నారు. రమణ య్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాలకు సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డును హరిబాబు అందజేసి అనంతరం సత్కరిం చారు. ఈ సందర్భంగా బుద్దరాజు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా తన సొంత నిధులతో వృద్ధులకు ప్రతి ఏటా వేసవి కాలంలో పాదరక్షలు, శీతాకాలంలో దుప్పట్లు అడబాల పంపిణీ చేస్తూ, నేటి వరకు ప్రతి ఆదివారం వృద్ధులకు వైద్యులతో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నారని అన్నారు మతాలకతీతంగా వారి పండుగ దినాలలో నూతన వస్త్రాలను అడబాల పంపిణీ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది కే. శ్రీనివాస్, హెచ్.ఎస్. రామకృష్ణ, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, ఎస్. శ్రీ నగేష్, తదితరులు పాల్గొన్నారు

నేడు ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఈనెల 15 వ తేదీ సాయంత్రం ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహిస్తు న్నట్టు పెద్దాపురం వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి తెలిపారు. కార్యక్రమంలో కమిషన్ న్యాయమూర్తులు చెరుకూరి రఘుపతి వసంత కుమార్, సభ్యులు చాగంటి నాగేశ్వరరావు, చెక్కా సుశీల పాల్గొంటారన్నారు.

త్రిమూర్తులు కుటుంబానికి ఆర్థిక సాయం



సాయం అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

ప్రజాశక్తి - ఆలమూరు

పెదపళ్లలో నిరుపేద కుటుంబానికి చెందిన గొడితి త్రిమూర్తులు రోజువారీ వ్యవసాయ పనులతో జీవనం సాగిస్తు న్నారు. వారు నివాసం ఉంటున్న ఇల్లు ఈమధ్యనే శిథిలమై కూలిపోయింది. దీంతో వారు నిలువనీడ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి చిన్న గూడు నిర్మించాలనే సంకల్పంతో తోటి గ్రామస్తులు రూ.1.30 లక్షలను సేకరించి గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు చేతుల మీదుగా త్రిమూర్తులు దంపతులకు అందజేశారు. సాయం అందేందుకు కృషి చేసిన వారిలో స్థానిక సొసైటీ అధ్యక్షులు నెక్కంటి వెంకట్రాయుడు, చింతలూరు వైసిపి నాయకులు నామాల శ్రీనివాస్, దాతలు అల్లూరి సత్యనారాయణ, యన్నన బుజ్జి, బొబ్బా ఏసుబాబు, బలుసు ముత్యాలు తదితరులు ఉన్నారు. ఆపేద దంపతులు తమవంతు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు.

ఎస్‌డిజిపై సమీక్ష

ప్రజాశక్తి-పెరవలి

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్(ఎస్‌డిజి) సర్వేపై ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఇఒ హైమావతి, సిడిపిఒ శ్రీలక్ష్మి, ఎలక్ట్రికల్ ఎఇ డేవిడ్ నిచ్చల్, ఎఎస్ఒ వెంకటేష్, ఇఒపిఆర్‌డి నరసింహమూర్తి, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన

ప్రజాశక్తి -దేవరపల్లి

గౌరీపట్నంలో డంపింగ్ యార్డును జిల్లా పంచాయతీ అధికారి పి.జగదాంబ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 31 నాటికి ఇంటి పన్నులు, కుళాయి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పల్ల వెంకన్న నర్సరీని సందర్శించిన నాయుడుపేట కమిషనర్



మొక్కను అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కడియం

తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ యు.శ్రీనివాసరావు మంగళవారం కడియం పల్ల వెంకన్న నర్సరీని సందర్శించారు. నర్సరీ యాజమాన్యం పల్ల సత్యనారాయణ మూర్తి, వినయ్ ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నాయుడుపేట పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా మొక్కల ఎంపికకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు ఉన్నారు. ఆయనకు నర్సరీ యజమానులు మొక్కను అందించారు.

నగరంలో రోడ్ల విస్తరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరంలో బుధవారం నుంచి రోడ్ల విస్తరణ పనులను ప్రారంభిస్తున్నామని, దీనికి ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక షెల్టన్ జంక్షన్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ ప్రాంతాలను నగపాలక సంస్థ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కమిషనర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ, నగరంలో రహదారుల విస్తరణ పనుల తొలిదశలో భాగంగా షెల్టన్ జంక్షన్ నుంచి తిలక్ రోడ్ వరకూ విస్తరణ పనులను చేపడుతున్నామన్నారు. నిత్యం రద్దీగా ఉండే మోరంపూడి జంక్షన్ నుంచి షెల్టన్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. హైవే నుంచి అధిక సంఖ్యలో వాహనాలు నగరంలోకి ప్రవేశించడం, మోరంపూడి నుంచి షెల్టర్ వరకు ఉన్న రోడ్డు రద్దీగా ఉండటం వల్ల విస్తరణ పనులకు తొలి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. తొలిదశలో 80 అడుగుల మేర రోడ్డు విస్తరణ చేపట్టనున్నట్టు దినేష్ కుమార్ తెలిపారు. నగరంలో రద్దీగా ఉండే మార్గాల్లో రెండు నెలలుగా సర్వే చేశారన్నారు. దాదాపు 62 నిర్మాణాలు ఈ రోడ్డు విస్తరణలో పాక్షికంగా ప్రభావితం అవుతాయని గుర్తించినట్లు పేర్కొన్నారు.

యానాం వార్తలు

త్వరలో ఆయుష్మాన్ భారత్ బకాయిల చెల్లింపు

నిధులు కేటాయింపుపై సీఎంకు ఎంఎల్ఎ అశోక్ కృతజ్ఞతలు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గానికి, ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాల కల్పనకు నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు పుదుచ్చేరి సిఎం రంగసామికి ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్లో జిజిహెచ్‌లో అధునాతన లేబొరొటరీతో పాటు వివిధ విభాగాలను ఏర్పాటుచేస్తున్నారని ప్రకటించారని దీనికి యానాం ప్రజల తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. జిజిహెచ్ కు ఇప్పుడు ఇస్తున్నవే కాకుండా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు.



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

జిజిహెచ్‌లో ప్రత్యేక వైద్యులను నియమించు కునే నిర్ణయాలు ఏమైనా ఉన్నాయాని ఎంఎల్ఏ అశోక్ ప్రశ్నిం చగా దానికి సీఎం రంగసామి జవాబు ఇస్తూ ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ వైద్యుల పోస్టులను అవుట్ సోర్సింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు, సాంకేతిక సిబ్బందిని ఈ ఏడాదికి రిక్రూట్మెంట్ ద్వారా పర్మినెంట్‌గా తీసుకోనున్నామని సమాధానమిచ్చారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం ద్వారా వివిధ కార్పొరేట్ అసుపత్రుల్లో రోగులకు జరిగిన చికిత్సలకు సంబంధించి పెండింగ్ బిల్లులు పేరుకుపోయి ఉన్నాయని వాటికి బిల్లులు మంజూరు చేస్తారా అనిఅశోక్ ప్రశ్నించగా వాటిని త్వరతగతిన చెల్లించనున్నట్లు సమాధానమిచ్చారు.

కో-ఆపరేటివ్ సిబ్బందికి జీతాలు చెల్లించాలని వినతి

యానాం కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ లో పనిచేస్తున్న సిబ్బంది జీతాలు చెల్లించాలని మంగళవారం ఆర్ ఏ ఓ మునిస్వామిని కలిసి కో ఆపరేటివ్ స్టోర్స్ యూనియన్ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. తమకు 30 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, తామంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని కో-ఆపరేటివ్ స్టోర్స్ లాభాల్లో ఉన్న తమ జీతాలు చెల్లించడం లేదని సిబ్బంది తెలిపారు. గతంలో కోఆపరేటివ్ స్టోర్స్‌లో జరిగిన అవకవతలపై చర్యలు తీసుకోవాలని ఆర్ఎఒ మునిస్వామికి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పువ్వల శ్రీనివాస్,రమణ,దూళ్ళ రామకష్ణ,రెడ్డి సుబ్రమణ్యం, జాఫర్,కూనపురెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఉచిత వైద్య శిబిరం

యానాం మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16న ఆయుర్వేదం, హెూమియోపతి డాక్టర్లతో ఒక్కరోజు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మత్స్యశాఖ అధికారి డి గొంతియ్య మంగళవారం తెలిపారు. మేరకు స్థానిక అయ్యన్న నగర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్‌లోచ నిర్వహించనున్న వైద్యశిబిరంలో విష జ్వరాలు, కీళ్ల నొప్పులతో బాధపడే వారికి ఉచితంగా వైద్యం చేసి మందులు అందజేస్తునట్టు తెలిపారు. మత్స్యకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గొంతియ్య కోరారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత పాటించి నప్పుడే సామాజిక ఆరోగ్యం పరిరక్షించ వచ్చని ఏపీ మాస్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె.సత్యవతి అన్నారు. మంగళ వారం స్థానిక మెప్మా కార్యాలయంలో మెప్మా సీఎంఎం వెంకటలక్ష్మి అధ్యక్షతన ఆర్‌పిలకు తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక పారిశుధ్యంపై నిర్వహించిన శిక్షణా తరగ తులలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిం చారు. ప్రతి ఇంటి నుండి 3 బుట్టల విధానం ద్వారా చెత్త సేకరణ నిర్వహిం చేలా, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాచి చల్లార్చిన నీటిని తాగేలా అవగాహన పెంచాలన్నారు. అనంతరం అందరితో వీటిని పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బి చంద్రకళ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సల్మా, శ్రీదేవి, విజయ కుమారి పాల్గొన్నారు.